

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 265 పేజీలు - 08 వెల - 05/- సోమవారం 21-09-2026


**డిసెంబర్‌లో మూడు జిల్లాల దీనీ ఇజ్‌తిమా.**



# బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం.. హాజరైన సీఎం

**కార్యక్రమం అనంతరం బెంగళూరులోనే బస చేసి, రేపు కుప్పం పర్యటనకు వెళ్లనున్న సీఎం**

- వైట్‌ఫీల్డ్‌లో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం
- 9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక కమర్షియల్ భవనం
- ప్రకృతితో మమేకమయ్యేలా 'బయోఫిలిక్ డిజైన్'తో ప్రత్యేక నిర్మాణం





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం బెంగళూరులో పర్యటించారు. నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ అయిన వైట్‌ఫీల్డ్‌లో అత్యాధునికంగా నిర్మించిన 'ది ఎర్త్ సెంటర్' అనే కమర్షియల్ ఆఫీస్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'విస్టా స్పేసెస్' మిగతాది 2లో

# కొత్త డిజైన్లతో విద్యార్థుల యూనిఫాంలు!

- సెప్టెంబర్ నెలాఖరులోగా రెండో జత యూనిఫాంల పంపిణీ
- విద్యార్థులందరికీ నోట్‌బుక్స్ పంపిణీ పూర్తి
- విద్యార్థుల రోజువారీ అవసరాలకు ప్రత్యేక సామగ్రి
- వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలు 10 శాతం పెరిగే అవకాశం



తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి మరింత ఆకర్షణీయమైన రంగులు, నూతన డిజైన్లతో కూడిన యూనిఫాంలు అందనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, పాఠశాల హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు దుస్తులు, ఇతర నిత్యావసర విద్యా సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యూనిఫాం రూపకల్పన, పంపిణీపై ఆదేశాలు జారీ చేశారు. వచ్చే విద్యాసంవత్సరంలో బడులు తెరిచే మొదటి రోజే విద్యార్థులందరికీ దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన మిగతాది 2లో

# పండుగ రద్దీకి రైల్వే ఏర్పాట్లు..



**దసరా పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రకటన**

- చర్లపల్లి - శ్రీకాకుళం మధ్య మొత్తం 16 సర్వీసులు
- అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులోకి
- విజయవాడ, రాజమండ్రి, విజయనగరం మీదుగా ప్రయాణం
- చర్లపల్లి - నాగర్‌కోయిల్ మార్గంలో మరో 10 ప్రత్యేక సర్వీసులు

దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీని నివారించేందుకు చర్లపల్లి - శ్రీకాకుళం మధ్య 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైళ్లను అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. షెడ్యూల్ వివరాల ప్రకారం.. రైలు నంబర్ 07037 (చర్లపల్లి - శ్రీకాకుళం) అక్టోబర్ 6, 13, 20, 27 తేదీలతో పాటు నవంబర్ 3, 10, 17, 24 తేదీల్లో నడవనుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07038 (శ్రీకాకుళం - చర్లపల్లి) అక్టోబర్ 7, 14, 21, 28 మరియు నవంబర్ 4, 11, 18, 25 తేదీల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, మిగతాది 2లో



# పశ్చిమాసియాలో టెన్షన్..

- సౌదీపై హౌతీ తిరుగుబాటుదారుల దాడుల నేపథ్యంలో కీలక హెచ్చరిక
- పశ్చిమాసియా ప్రయాణాలపై అమెరికా తన పౌరులకు కొత్త అడ్వైజరీ జారీ
- పరిస్థితి ఏ క్షణమైనా తీవ్రరూపం దాల్చవచ్చని ఆందోళన వ్యక్తం చేసిన యూఎస్

# క్లాస్‌రూం నుంచే సమాజ మార్పు సాధ్యం: మంత్రి

- కాకినాడలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 'భారతీయం' కార్యక్రమం
- హాజరైన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- సాంకేతికతకు భారతీయ విలువలు జోడించి ప్రపంచ విజేతలుగా ఎదగాలని పిలుపు
- ప్రభుత్వ కృషికి నైతిక విలువలు తోడైతే ఏపీ విద్యావ్యవస్థ దేశంలోనే నెం.1 అవుతుందని వ్యాఖ్యలు
- త్యాగధనుల బాటలో పయనించి దేశానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచన




సాంకేతికతకు భారతీయ విలువలను జోడించడం ద్వారా విద్యార్థులు ప్రపంచ విజేతలుగా ఎదగాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కృషికి నైతిక విలువలు తోడైతే ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశంలోనే నెంబర్ వన్ గా రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మిగతాది 2లో



# చైనా చేతికి మనవాళ్లు.. కెరీర్ ముగిసిందనుకున్నా: దోవల్

- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న డోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- హెడ్ క్వార్టర్స్ ఇచ్చిన తప్పుడు మ్యాపుల వల్లే సమస్య తలెత్తిందని విచారణలో తేలింది

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన ఉద్యోగ జీవితం తొలినాళ్లలో ఎదురైన ఓ క్లిష్టమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. చైనా సైన్యం తన బృందాన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు, ఇక తన పనైపోయిందన్న ఆందోళనకు

# నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

**యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన**

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవితః



తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు,

# సూర్యాపేటలో ఘోర ప్రమాదం..

**కారులో సజీవదహనమైన వైద్యుడు**

- డివైడర్‌ను ఢీకొట్టి కారులో చెలరేగిన మంటలు
- ఖమ్మం న్యూరో సర్జన్ కాసకుర్తి జగదీశ్ సజీవదహనం
- తలుపులు లాక్ అవ్వడంతో బయటకు రాలేకపోయిన వైద్యుడు



సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, అందులో ప్రయాణిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ సజీవదహనమయ్యారు. ఈ విషాద ఘటన పిల్లలమర్రి శివారులోని హైదరాబాద్-ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. మిగతాది 2లో

# మోదీని అనుకరించిన రాహుల్ గాంధీ..

- ఇండోర్ సభలో ప్రధాని మోదీని మిమిక్రీ చేసిన రాహుల్ గాంధీ
- రాహుల్ తీరుపై బీజేపీ నేతల తీవ్ర ఆగ్రహం, విమర్శలు
- వృద్ధులను, తల్లులను రాహుల్ అవమానించారని బీజేపీ ఆరోపణ
- రాజకీయ గౌరవానికి రాహుల్ మచ్చ తెచ్చారన్న ఉత్తరాఖండ్ సీఎం



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, హావభావాలు ఇప్పుడు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. ఇండోర్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమంలో స్టాండప్ కమెడియన్ పుల్కిత్ మణితో కలిసి రాహుల్ గాంధీ వేదికపై ప్రధాని మోదీని

# పశ్చిమాసియాలో టెన్షన్..

యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అప్రమత్తమైంది. పశ్చిమాసియాలో భద్రతా పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్నాయని, ఏ క్షణంలోనైనా ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చవచ్చని హెచ్చరిస్తూ.. తన పౌరులకు కొత్త ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఈ ప్రాంతంలో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ప్రయాణాలు పెట్టుకోవాలనుకునే వారు తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ శాఖ (స్టేట్ డిపార్ట్‌మెంట్) ఈ హెచ్చరికను విడుదల చేసింది. ఇప్పటికే పశ్చిమాసియాలో ఉన్న అమెరికన్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, విమానాలు రద్దు కావడం, గగనతలాలు మూసివేయడం వంటి ప్రయాణ అంతరాయాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. పశ్చిమాసియాకి లేదా ఆ మార్గం గుండా ప్రయాణించాలనుకునే వారు తమ ప్రణాళికలను తీవ్రంగా పునఃపరిశీలించుకోవాలని, విమానాశ్రయాలు, ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కోరింది. ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాలోని పౌర విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని ఈ అడ్వైజరీలో ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ ఘర్షణ "వేగంగా తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది" అని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్, దాని మద్దతు ఉన్న గ్రూపులు విదేశాల్లోని

అమెరికా ప్రయోజనాలు, వ్యాపారాలు, సంస్థలను లక్ష్యంగా చేసుకోవచ్చని కూడా హెచ్చరించింది. సౌదీ రాజధాని రియాద్‌తో పాటు యాన్బు వంటి ఇతర సున్నిత ప్రాంతాలపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసినట్లు హౌతీలు ప్రకటించిన కొద్దిసేపటికే ఈ హెచ్చరిక వెలువడింది. రాజధాని వైపు దూసుకొస్తున్న ఒక క్షిపణిని అడ్డుకున్నామని సౌదీ ఎయిర్ డిఫెన్స్ దళాలు తెలిపాయి. రియాద్ విమానాశ్రయం

సమీపంలో పేలుళ్లు, పొగ కనిపించినట్లు వార్తలు వచ్చినా.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని సౌదీ అధికారులు ప్రకటించారు. ఇరాన్ డ్రోన్లు, క్షిపణుల ముప్పు, సాయుధ ఘర్షణలు, ఉగ్రవాదం వంటి కారణాలతో సౌదీ అరేబియాపై ఇప్పటికే లెవెల్ 3 (ప్రయాణాన్ని పునఃపరిశీలించండి) అడ్వైజరీ కొనసాగుతోంది. ఇక యెమెన్‌పై లెవెల్ 4 (ప్రయాణం చేయవద్దు) హెచ్చరిక అమల్లో ఉంది. యెమెన్ సరిహద్దుకు సమీపంలో పనిచేసే అమెరికా ప్రభుత్వ ఉద్యోగులపై అదనపు ఆంక్షలు కూడా విధించారు.

---

# మోదీని అనుకరించిన రాహుల్ గాంధీ..

ఈ ఘటనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా స్పందించారు. "వృద్ధురాలైన తల్లిని అవమానించేలా ఉన్న వ్యాఖ్యలను చూసి రాహుల్ గాంధీ వేదికపై గట్టిగా నవ్వారు. సభ్య సమాజంలో ఎవరూ హర్షించని ఇలాంటి చేష్టలను ఆయన ప్రోత్సహించారు. ఇలాంటి సంస్కృతి వల్లే కాంగ్రెస్ పార్టీ యువతకు దూరం అవుతోంది" అని కేశవన్ విమర్శించారు.

ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఓటమికి రాహుల్ ద్వేషపూరిత రాజకీయాలే కారణమని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అనుబంధ విద్యార్థి సంస్థ ఏబీవీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

"ప్రధాని మోదీ ఒక వృద్ధురాలికి కుర్చీ వేసి గౌరవిస్తే, రాహుల్ గాంధీ మాత్రం పెద్దలను అవమానిస్తుంటే ఆనందపడ్డారు. ఇలాంటి సర్కస్ షోలను ప్రోత్సహించే రాహుల్‌ను సీరియస్ రాజకీయ నాయకుడిగా పరిగణించలేం" అని కేశవన్ వ్యాఖ్యానించారు.

రాహుల్ తీరుపై పుష్కర్ సింగ్ ధామి ఫైర్

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. రాహుల్ వాడే భాష రోజురోజుకు దిగజారిపోతోందని అన్నారు. ఆయన వ్యాఖ్యలు భారత రాజకీయాల గౌరవానికి ఒక మచ్చ లాంటివని, దేశ ప్రజలు నేతల మాటలను, విలువలను గమనిస్తున్నారని, అందుకే కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని తెలిపారు.

అసలేం జరిగిందంటే..!

ఇండోర్ కార్యక్రమంలో పుల్కిత్ మణితో కలిసి రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ క్రమంలో ప్రధాని గొంతును అనుకరిస్తూ.. "మీరు స్నేహితుడి ఇంటికి వెళ్లడం లేదు. ప్రధాని హోదాలో స్నేహాలు చేయడం కాదు, దేశాన్ని కాపాడటమే వారి పని" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి.

# కొత్త డిజైన్లతో విద్యార్థుల యూనిఫాంలు

రోజే విద్యార్థులందరికీ దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన వస్తువులు అందేలా ముందస్తుగా సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల దుస్తులకు ఏమాత్రం తీసిపోని విధంగా, పిల్లలు ఇష్టపడే ఆధునిక డిజైన్లు, ఆకర్షణీయమైన రంగులను ఎంపిక చేసేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు.

ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించిన విద్యా సామాగ్రి సరఫరా పురోగతిపై రేవంత్ రెడ్డి ఈ సమీక్షా సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు, గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు ఇప్పటికే మొదటి జత యూనిఫాంల సరఫరా చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రెండవ జత దుస్తులను కూడా ఈ సెప్టెంబర్ నెలాఖరు నాటికి విద్యార్థులందరికీ అందిస్తామని స్పష్టం చేశారు.

మరోవైపు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటికే విద్యాశాఖ ద్వారా రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేయడం పూర్తయిందని అధికారులు వివరించారు. యూనిఫాంతో పాటు విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పంపిణీ ప్రక్రియ కూడా వంద శాతం ముగిసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల పరిధిలోని విద్యార్థులందరికీ రోజువారీ అవసరాల కోసం ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు, స్పూన్లు, కప్పులతో పాటు కార్పెట్లు, బెడ్ షీట్లు, నాణ్యమైన టవళ్లను అందించినట్లు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని, వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలు మరింత పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి విశ్లేషించారు. బడుల్లో అడ్మిషన్లు కనీసం 10 శాతం మేర పెరిగే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా అదనపు వస్తు సామగ్రిని ముందస్తుగానే అంచనా వేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను సూచించారు. ఈ ఏడాది తమ ప్రభుత్వం అందించిన యూనిఫాంల నాణ్యతతో పాటు ఇతర సదుపాయాలపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తిని వ్యక్తం చేయడం శుభపరిణామమని సీఎం పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధులు పీ సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, అధికారులు ఎస్ శ్రీధర్, వేముల శ్రీనివాసులు, సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం.. హాజరైన సీఎం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఆదివారం బెంగళూరులో పర్యటించారు. నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ అయిన వైట్‌ఫీల్డ్‌లో అత్యాధునికంగా నిర్మించిన 'ది ఎర్త్ సెంటర్' అనే కమర్షియల్ ఆఫీస్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'విస్టా స్పేసెస్' ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది.

ఈ భవనాన్ని సుమారు 9 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో, 2 బేస్‌మెంట్లు, గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి మొత్తం 8 అంతస్తులతో నిర్మించారు. కేవలం కాంక్రీట్ భవనంలా కాకుండా, ఉద్యోగులు ప్రకృతితో మమేకమై పనిచేసే వాతావరణాన్ని కల్పించేలా 'బయోఫిలిక్ డిజైన్' శైలిలో దీన్ని రూపొందించడం ప్రధాన ఆకర్షణ. ఈ డిజైన్ ఉద్యోగుల మానసిక ఉల్లాసాన్ని, ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతుంది. వీవర్క్, ది ఎగ్జిక్యూటివ్ సెంటర్ వంటి ప్రముఖ ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ప్రొవైడర్లు ఇక్కడ తమ ప్రీమియం ఆఫీస్ సేవలను అందిస్తున్నాయి.

వైట్‌ఫీల్డ్‌లోని కేఐఏడీబీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ ఇండస్ట్రియల్ ఏరియాలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, సీఎం చంద్రబాబు ఈ రాత్రికి బెంగళూరులోనే బస చేయనున్నారు. సోమవారం ఉదయం ఇక్కడి నుంచే నేరుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పం పర్యటనకు ఆయన బయలుదేరి వెళతారు.

# దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..

రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా



ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది.

ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## చైనా చేతికి మనవాళ్లు.. కెరీర్ ముగిసిందనుకున్నా: దోవల్

(మొదటి పేజీ తరువాయి)

తన బృందాన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు, ఇక తన పనైపోయిందన్న ఆందోళనకు గురయ్యానని ఆయన వెల్లడించారు. ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. సిక్కిం భారత్‌లో విలీనమవుతున్న సమయంలో తాను యువ ఐపీఎస్ అధికారిగా అక్కడ ఇంటెలిజెన్స్ బాధ్యతలు చూసేవాడినని దోవల్ తెలిపారు. సరిహద్దుల్లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) కదలికలపై నిఘా పెట్టడం తన విధుల్లో భాగమని చెప్పారు. ఆ క్రమంలో, సరిహద్దు ప్రాంతంలో నిఘా కోసం ఒక బృందాన్ని పంపానని, వారు సుమారు 8 రోజుల్లో తిరిగి రావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, రోజులు గడుస్తున్నా వారి నుంచి ఎలాంటి సమాచారం రాలేదని దోవల్ వివరించారు. "5 రోజులు, 10 రోజులు, 15 రోజులు గడిచినా వారి ఆచూకీ తెలియలేదు. హిమపాతం వంటి ప్రమాదాలు జరిగినట్లు కూడా ఎక్కడా సమాచారం లేదు. దీంతో వృత్తిపరంగా, మానవతా దృక్పథంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాను" అని అన్నారు. కొన్ని రోజుల తర్వాత హెడ్ క్వార్టర్స్ నుంచి ఫోన్ వచ్చిందని, తాను పంపిన బృందం చైనా కస్టడీలో ఉందని ఉన్నతాధికారి చెప్పినప్పుడు మరింత ఆందోళన చెందానని తెలిపారు. చర్చల అనంతరం చైనా ఆ బృందాన్ని తిరిగి భారత్‌కు అప్పగించిందని దోవల్ చెప్పారు. "కానీ, వారు తిరిగి వచ్చినప్పుడు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోయి ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభం కావడంతో, చిన్న వయసులోనే తన కెరీర్ ముగిసిపోయిందని, మరో కొత్త ఉద్యోగం చూసుకోవాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, విచారణలో అసలు వాస్తవం బయటపడింది. తన బృందానికి హెడ్ క్వార్టర్స్ నుంచి అందించిన మ్యాపులు, స్కెచ్‌లలో లోపాలు ఉన్నాయని, ఆ తప్పిదం కారణంగానే వారు దారి తప్పి చైనా భూభాగంలోకి వెళ్లారని తేలింది. దీంతో ఈ ఘటనలో తన తప్పేమీ లేదని నిరూపితమైనట్లు దోవల్ తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## పండుగ రద్దీకి రైల్వే ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, సింహాచలం, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో ఆగుతాయి. వీటితో పాటు చర్లపల్లి - నాగర్‌కోయిల్ మార్గంలోనూ 10 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైలు నంబర్ 07535 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 23 వరకు ప్రతి శుక్రవారం, రైలు నంబర్ 07536 సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 25 వరకు ప్రతి ఆదివారం నడవనున్నాయి. పండుగ సీజన్‌లో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

## సూర్యాపేటలో ఘోర ప్రమాదం..

వివరాల్లోకి వెళితే.. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీశ్, తన కారులో ఖమ్మం వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పిల్లలమర్రి వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారు మొత్తం వ్యాపించడంతో డోర్లు లాక్ అయ్యాయి. దీంతో డాక్టర్ జగదీశ్ బయటకు వచ్చే అవకాశం లేకపోయింది. అగ్నిగోళంలా మారిన కారులో ఆయన మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవదహనమయ్యారు. రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఈ దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్లాస్‌రూం నుంచే సమాజ మార్పు సాధ్యం: మంత్రి

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల విద్యాశాఖ, ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 'భారతీయం' పేరుతో నిర్వహించిన ఈ దేశభక్తి కార్యక్రమానికి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్లాస్‌రూం నుంచే సమాజంలో మార్పు సాధ్యం. అందుకే నేను విద్యాశాఖను ఎంచుకున్నాను. దేశభక్తి, నైతిక విలువలే మన కుటుంబ వ్యవస్థకు పునాది" అని అన్నారు. త్యాగధనులే మనకు మార్గదర్శకులని, వారి బాటలో పయనించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, దేశానికి గర్వకారణంగా నిలవాలని లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.

## డాక్యుమెంట్ మిస్సింగ్

DOCUMENT MISSING

తేదీ: 12/09/2026

వనమల వినోద్ కుమార్ (కర్నూలు) అయిన నేను పని నిమిత్తం గూడూరు వచ్చి, తిరిగి కర్నూలు వెళ్లే సమయంలో గూడూరు ఓల్డ్ బస్టాండ్ వద్ద నా బ్యాగ్ మిస్సయినది. ఆ బ్యాగ్లో నా ఇంటికి సంబంధించిన అతి ముఖ్యమైన హౌస్ డాక్యుమెంట్లు (డాక్యుమెంట్ నెంబర్: 983/1992) ఉన్నాయి. ఈ విషయమై గూడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది.

ఎవరికైనా లభించినట్లయితే దయచేసి వెంటనే స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్లో గానీ లేదా క్రింది ఫోన్ నెంబర్కు గానీ సమాచారం ఇచిచ్చి అందజేయగలరని ప్రార్థన. తగిన పారితోషికం ఇవ్వబడును.

**--వనమల వినోద్ కుమార్, కర్నూలు ఫోన్: 9848682464**

## నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక .

-ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ నెల 21వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.



ప్రజలు తమ సమస్యలను ఎవవనెశీయుఎ.ఖజూ.న్త్రశీజ.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పి జి ఆర్ ఎస్ లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

## మృతి చెందిన మాల ఉలిగమ్మ భౌతికకాయానికి,

### నివాళులర్పించిన విజయలక్ష్మి,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20 ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రతి



కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించే ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, మాల ఉలిగమ్మ అంత్యక్రియల మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఎమ్మిగనూరు పట్టణ టీడీపీ కోశాధికారి సి. విజయలక్ష్మి తెలిపారు. మాల ఉలిగమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన విజయలక్ష్మి, ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ** "ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలన్నదే ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి సంకల్పం. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా భావిస్తూ, ఆపద సమయంలో బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. వారి ఆదేశాల మేరకు మాల ఉలిగమ్మ కుటుంబానికి అంత్యక్రియల మట్టి ఖర్చుల కోసం 5000? ఆర్థిక సహాయం అందించాం" అని పేర్కొన్నారు. మాల ఉలిగమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు.కార్యక్రమం లో టీడీపీ పార్టీ నాయకులు భీమన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరువు వలన నష్టపోయిన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీలను, ప్రభుత్వం ఆదుకోవాలి.

ఎండిపోయిన పంటలను పరిశీలన చేస్తున్న సిపిఎం పార్టీ బృందం.

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల గడివేముల మండలం కరువును పరిశీలిస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ,కే లోకనాథ్, పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఎం నరసింహ నాయక్, టి రామచంద్రుడు వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో గడివేముల






మండలంలో సోయాబీన్, మొక్కజొన్న, పత్తి, అత్యధికంగా చేశారు వర్షాలు లేక బోరు లో నీళ్లు లేక వేసిన పంటలన్నీ ఎండిపోయాయి కావున ప్రభుత్వం తక్షణమే నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, గడేముల మండలంలోని అన్ని గ్రామాల రైతు, కౌలు రైతులు, కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేస్తూ రేపు 21/9/2026 సోమవారం ఉదయం 10 గంటలకు నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, వీర సేన, బాల హుస్సేన్, సురేష్, బాలు, సామన్న, పాల్గొన్నారు

## రాయితీ విత్తనాల కొరకు రైతుల ఎదురు చూపులు



దొర్నిపాడు సెప్టెంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో శని ఆదివారాలు కురిసిన వర్షానికి భూమాత చల్లబడి విత్తనాలు వేసుకోవడానికి రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలకొరకుఎదురుచూస్తున్నారు పూర్తిస్థాయిలో విత్తనాలు వేసుకోవడానికిపదును కాకున్న వాతావరణ శాఖ సమాచారం మేరకు మరో రెండు రోజుల్లో వర్షం పడితే పూర్తిస్థాయి లో భూమి పదునై విత్తనాలకు అనువుగాఉంటుందనిరైతులంటున్నారు ,వర్షాలు లేక వరి ,పత్తి మిరప, సాగును రైతులు చాలా మేరకు తగ్గించారు, మేలు రకాలైన సెనగలు ,జొన్న లు,మినుములు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించాలని మండల రైతులు కోరుచున్నారు

# డిసెంబర్‌లో మూడు జిల్లాల దీనీ ఇజ్‌తిమా.

☛మంత్రి ఎన్ఎండి ఫారూక్ తో తబ్లిగీ జమాత్ ప్రతినిధుల కీలక భేటీ.

☛మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి ఫరూక్ సానుకూల హామీ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో రాబోయే డిసెంబర్ నెలలో నిర్వహించతలపెట్టిన మూడు రోజుల భారీ 'దీనీ ఇజ్‌తిమా' ఏర్పాట్లపై తబ్లిగీ జమాత్ జిల్లా స్థాయి ముఖ్య ప్రతినిధుల బృందం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్ఎండి ఫారూక్ సాహెబ్ తో ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో ఇజ్‌తిమా నిర్వహణకు అవసరమైన స్థల ఎంపిక, ఏర్పాట్లను ప్రతినిధులు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మూడు జిల్లాల నుంచి



భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ప్రశాంతమైన విశాల స్థలంతో పాటు తాగునీరు, సాధారణ అవసరాలకు సరిపడా నీటి సరఫరా, నిరంతర విద్యుత్, డ్రైనేజీ తదితర ప్రాథమిక మౌలిక వసతులు కల్పించాలని మంత్రిని కోరారు. తబ్లిగీ జమాత్ వినతులపై మంత్రి ఎన్ఎండి ఫారూక్ సానుకూలంగా స్పందించారు. ఇజ్‌తిమా విజయవంతానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిర్వహణకు అనువైన స్థలాన్ని ముందుగా గుర్తించాలని సూచిస్తూ... గోరకల్ రిజర్వాయర్ పరిసరాలు లేదా సమృద్ధిగా నీటి వసతి, ప్రయాణ సౌకర్యాలు ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని ప్రతినిధులకు సూచించారు. స్థల ఎంపిక ఖరారైన వెంటనే పనులను వేగవంతం చేసి అన్ని సదుపాయాలు

సమకూరుస్తామని స్పష్టం చేశారు. మంత్రి ఫరూక్ ఇచ్చిన హామీ పట్ల తబ్లిగీ జమాత్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తబ్లిగీ జమాత్ అమీర్ ముఫ్తీ, మహమ్మద్ రఫీ సాహెబ్, ఖాసిమీ, ప్రతినిధులు జనాబ్ సలీం సాహెబ్, జనాబ్ అబ్దుస్సలాం సాహెబ్, ఖురైష్ హల్కా ప్రతినిధి జనాబ్ బిలాల్ అహ్మద్ సాహెబ్, మజ్లిస్ ఉలమా వల్ ఐమ్మా జిల్లా అధ్యక్షులు ఖారీ ఖాజీ మహమ్మద్ అమ్జద్ బాషా సిద్దిఖీ సాహెబ్, సున్నీ మసీదు అధ్యక్షులు జనాబ్ కలీమా ఇస్మాయిల్ సాహెబ్, జామా మసీదు సెంటర్ అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ హక్ సాహెబ్, జామా మసీదు ఉపాధ్యక్షులు జనాబ్ మహమ్మద్ ఇలియాస్ సాహెబ్ (చాబోల్) తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేస్తే పోలీసులపై ప్రైవేట్ కేసు వేస్తా!

మాజీ ఎమ్మెల్యే శిల్పా హెచ్చరిక



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20 : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల నామినేషన్ల విషయంలో పోలీసులు దౌర్జన్యం చేస్తే వారిపై ప్రైవేటు కేసు వేస్తానని శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను చైతన్యవంతం చేసేందుకుగాను ఆదివారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ, తమ పార్టీ నాయకులు నామినేషన్లు వేసే సమయంలో వారిని ఎత్తుకుపోయినా, వారిపట్ల దౌర్జన్యంగా ప్రవర్తించిన పోలీసులపై ప్రైవేట్ కేసులు దాఖలు





చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలను తాను సమైక్యపరిచినట్లే గ్రామాలలోని నాయకులు అందరూ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదేనట్టు వ్యాఖ్యానించారు. ఎన్నికలలో సర్పంచి పదవులకు పోటీ చేసే అభ్యర్థులు ధైర్యంగా నామినేషన్లు వేయాలని, మీకు ఎవరు అడ్డు వచ్చినా అడ్డంకులు కల్పించినా వారి అంతు చూస్తానని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మద్యం మాఫియా దారులు చెలరేగిపోతున్నారని విమర్శించారు. లక్ష రూపాయలు కట్టబెడితే గ్రామాలలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని శిల్ప ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం హయంలో వెలుగోడు రిజర్వాయర్ లో 3 టీఎంసీల నిలువున్నప్పుడు రైతులకు సాగునీరు ఇచ్చి ఆదుకున్నామని, ప్రస్తుతం రిజర్వాయర్లో 12 టి ఎంసిల నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు ఎందుకు ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే బుడ్డాను ప్రశ్నించారు. రైతులకు సాగునీరు ఇవ్వలేదు కాబట్టే, రైతులతో కలిసి తాను రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని శిల్పా చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో రైతులకు సాగునీరు ఇవ్వకపోతే, తాను మళ్ళీ రోడ్డెక్కి పోరాటం చేసేందుకు వెనుకాడనని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో పలు విభాగాల్లో నియమితులైన వైసిపి కార్యకర్తలకు శిల్పా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ, మండల పరిషత్ అధ్యక్షుడు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, పార్నపల్లె మాజీ సర్పంచ్ షబ్బీర్, ఈర్నపాడు ఎర్రం గోపాల్ రెడ్డి సిద్ధం మౌలాలి రెడ్డి, మండల మైనార్టీ నాయకుడు సమీర్, తో పాటు వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : మాజీ మంత్రి బుగ్గన

బేతంచెర్ల, పల్లె వెలుగుసెప్టెంబర్ 20: స్థానిక




సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

బేతంచెర్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీ దేవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం వైఎస్ఆర్సీపీ కార్యకర్తల మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ విజయభేరి మోగిద్దామని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించాలని సూచించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ చేయడం ద్వారా ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఐడీ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని తెలిపారు.

పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో పార్టీ కోసం కష్టపడదామని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి, మండల వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి, మాజీ చైర్మన్లు సి.హెచ్. లక్ష్మిరెడ్డి, బీరువలి నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, అన్ని కమిటీల సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు నెంబర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ దేవేంద్రప్పకు ఘన సన్మానం

డోన్ : సెప్టెంబర్ 20: డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రజాకవి, తెలుగు సాహితీవేత్త డాక్టర్ చిట్యాల దేవేంద్రప్ప 2026 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సందర్భంగాఎస్ టీ యూ డోన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, విద్యాభిమానులు, ఎస్ టీ యూ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు కవిరాజహంస డాక్టర్ టి. సురేష్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు తెలుగు భాష, సాహిత్యంపై ఆసక్తిని పెంపొందిస్తూ, తన సాహితీ సేవల ద్వారా సమాజానికి విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ చిట్యాల దేవేంద్రప్పకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం డోన్ మండలానికి, ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణమని అన్నారు.ఎస్ టీ యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆజాంబేగ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత, విద్యార్థుల పట్ల

## గణనాథుడి పూజల్లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా కల్లూరు అర్బన్



పరిధిలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆదివారం పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కల్లూరు అర్బన్ 34వ వార్డు గీతానగర్ రోడ్ నెం.3లోని 'శ్రీ వరసిద్ధి వినాయక భక్త బృందం' ఆహ్వానం మేరకు ఆయన మండపాన్ని సందర్శించారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 35వ వార్డు పరిధిలోని ముజఫర్ నగర్ ఆటో స్టాండ్ వద్ద 'జై బాలగణేష్ భక్త బృందం' ప్రతిష్టించిన గణపతిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. స్థానిక ప్రజలు, యువకులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... విఘ్నాలు తొలగించే గణనాథుడి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు.. మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నీటి కష్టాలు ఉన్నప్పటికీ వినాయక నిమజ్జనానికి ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని మంత్రి టీజీ భరత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. కేసీ కెనాల్‌లో రెండు వైపులా గోడలు నిర్మించి, ట్యాంక్ తరహాలో నీటిని నిల్వ చేసి వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. దీంతో పాటు నన్నూరు టోల్ ప్లాజా వద్ద హంద్రీనీవాలో కూడా వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలు తమకు ఇష్టమైన ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి టీజీ భరత్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ఈడీ స్పష్టత... సీఎం, డిప్యూటీ సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఎటువంటి జంతువుల కొవ్వులు కలపలేదని, ఎలాంటి కల్తీ జరగలేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈ డి) స్పష్టం చేసిందని వైఎస్సార్‌సీపీ నేత సాయిరాంరెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, గతంలో రాజకీయ లబ్ది కోసం శ్రీవారి లడ్డూపై నిరాధార ఆరోపణలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు హోం మంత్రి వంగలపూడి అనిత వెంటనే శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాద వివాదంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రతిష్టను, శ్రీవారి లడ్డూ ప్రసాద పవిత్రతను అధికారికంగా దెబ్బతీసేలా కూటమి నాయకులు ప్రవర్తించారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, బీజేపీల వైఖరిని కూడా ఆయన

# రూపు దిద్దుకుంటున్న కళాశాల మైదానం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20: కళాశాల మైదానాన్ని శుభ్రం చేయడంలో కళాశాల మైదానాన్ని శుభ్రపరిచేందుకు లెక్చరర్లు డాక్టర్ రఘునాథరెడ్డి,డాక్టర్ నజీరుద్దీన్ నడుం బిగించారు. రెండు రోజులట్రాక్టర్ క్రితం తెప్పించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే పనికి పూనుకున్నారు. ప్రస్తుతం కళాశాల మైదానం ఓ కొలిక్కి వచ్చింది.





బండి ఆత్మకూరులోని జూనియర్ ప్రభుత్వ కళాశాల మైదానం లెక్చరర్ల చొరవతో రూపు దిద్దుకుంటూ ఉంది. గత కొద్ది నెలల నుండి కళాశాల మైదానాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో కళాశాల మైదానం దుర్గంధ భరితంగాను, విపరీతంగా కంప చెట్లు పెరిగిపోయి అడవిని తలపించే విధంగా తయారయింది. కళాశాల మైదానాన్ని శుభ్రం చేసేందుకు కొద్దికాలం క్రితమే ప్రిన్సిపల్ గ్రామస్థాయి నాయకులను కూడా ప్రాధేయ పడినట్లుగా గుసగుసలు వినిపించాయి. ఈ విషయంలో మొదట్లో అంగీకరించిన గ్రామ పెద్ద మనుషులు కొందరు, కళాశాల మైదానం శుభ్రం చేసిన తర్వాత డబ్బులు ఇచ్చే విషయంలో చేతులెత్తేశారు. ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు కూడా వినిపించాయి. మైదానాన్ని శుభ్రపరిచేందుకు విద్యార్థుల ద్వారా వసూలు చేసే స్పెషల్ ఫీజులో కొంత సొమ్మును డ్రా చేసి వినియోగించ లేదన్న విమర్శలు కూడా వినిపించాయి.

### కళాశాలకు కాంపౌండ్ వాల్ ఏది?

బండి ఆత్మకూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభమై 20 సంవత్సరాలు పైబడుతున్నప్పటికీ నేటి వరకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నోచుకోవడం లేదు. కళాశాల మైదానం ప్రాంతంలో పందులు సంచరిస్తూ ఉండటం వల్ల విద్యార్థులు వ్యాధుల బారిన పడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. అదేవిధంగా వంట మనుషులకు వంట చేసేందుకు గాను సరైన సౌకర్యం లేకపోవడంతో వంట మహిళలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు చొరవచూపి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మహిళలకు వంట చేసేందుకు గాను ప్రత్యేకంగా వంట రూమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## రజక విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసిన మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  కర్నూలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన రజక విద్యార్థులకు



నగరంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన రజక విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీలో మంత్రి టీజీ భరత్ ప్రతిభ పురస్కారాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ రాణించేలా తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి టైమ్ మేనేజ్‌మెంట్ ఎంతో ముఖ్యమని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన విద్యార్థులకు టీజీవీ గ్రూప్ తరఫున ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున సహాయం అందిస్తామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అలాగే జిల్లా వారీగా ఉన్న విద్యార్థులకు కూడా సంబంధిత ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లతో మాట్లాడి అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషితో పాటు, కర్నూలు అభివృద్ధికి తాను చేస్తున్న ప్రయత్నాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని వారితో మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామారావు, వ్యవస్థాపక అధ్యక్షులు సి.పి వెంకటేష్, నాయకులు లింగమయ్య, గణేష్, రేణుక, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల 'కోర్కెల దినం'

- **జయప్రదం చేయాలని ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే పిలుపు**
- **వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న జాతీయ స్థాయిలో 'కోర్కెల దినం' పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు కోరారు.

ఆదివారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్.వెంకట సుబ్బయ్య, కే.నాగరాజు తదితరులు మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, విధి నిర్వహణలో జర్నలిస్టులకు తగిన భద్రత




కల్పించేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశంలో మీడియా రంగ స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి వెంటనే 'మీడియా కమిషన్' ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పదవీ విరమణ పొందిన సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

అక్టోబర్ 2న చేపట్టే ఈ ఆందోళన కార్యక్రమాలను జిల్లాలోని ప్రతి మండల, నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు వై.వి.కృష్ణారెడ్డి, భాష్యం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివ, రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు, నగర అధ్యక్షుడు సీహెచ్.నాగేశ్వరరావు, కార్యదర్శి బి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

డిసెంబర్ కు రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి...
మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

రింగ్ రోడ్డు పూర్తితో బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి

బనగానపల్లె సెప్టెంబర్ 20:బనగానపల్లె పట్టణం లో ట్రాఫిక్ సమస్యను తొలగించేందుకు మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి రింగ్ రోడ్డు ను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో రోడ్డునిర్మాణ పనులు మొదలై కొన సాగుచున్నాయి. ఆదివారం ఈ పనులను రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాయిబాబా ఆలయం నుంచి రవ్వలకొండ వరకు కొనసాగుతున్న రింగ్ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి.. పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. రూ.56 కోట్ల అంచనా వ్యయంతో 10.68 కి.మీ. పొడవున నిర్మిస్తున్న ఈ రింగ్ రోడ్డు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే బనగానపల్లె పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులోకి రావడంతో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.

అనంతరం మంత్రి బనగానపల్లె పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలు,

# రైతులను కరువు నుంచి కాపాడేందుకు 500 కోట్ల నిధులు విడుదల చేయాలి :సిపిఎం.




**-నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.**

**-జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు " కదిలి రండి. ఆంధ్ర ప్రదేశ్ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. పాలకుల విధానాలతో పాటు పకృతి రైతుల పాలిట శాపంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో "ప్రభావం పెరిగింది.సాధారణ వర్షపాతం కంటే 53% తక్కువగా వర్షం మన జిల్లాలో కురిసింది. ఖరీఫ్ సీజన్‌లో సాగు అవ్వాల్సిన విస్తీర్ణం కంటే 62 శాతం తక్కువగా ఉంది. పెట్టారు. కౌలు రైతులు ముందస్తు కౌలు చెల్లించి అదనంగా మరో 20,000 పైగా పెట్టుబడి పెట్టారు. సాగు చేసిన తర్వాత వర్షాలు లేక పంటలు ఎండిపోయాయి. ఎండిన పంటను రైతులు దున్నివేశారు. పొలాల నుండి తొలగించారు. పంట దిగుబడి రాక రైతులు, కౌలురైతులు మొత్తం పెట్టుబడి తో పాటు కౌలు చెల్లించిన డబ్బులు కూడా నష్టపోయారు. నష్ట పరిహారం అందుతుందని ఆశతో రైతులే పంటల బీమా ప్రీమియం కూడా చెల్లించారు. ఇప్పటికే జిల్లాలో భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. బోరు బావులలో నీటిమట్టం సగానికి పైగా తగ్గిపోయి వేసిన పంటలు చేతికి వస్తుందో, రాదోనన్న ఆందోళనలో రైతులు వేసిన పంటలు ఎండిపోవడం, అత్యధికంగా భూమి ఖాళీగా, బీడుగా ఉండటం వల్ల వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదు. ఉపాధి పనులు లేవు. వలసలు వెళుతున్నారు. చెరువులు, కుంటలు ఎండిపోయి పశువులకు మేత, త్రాగునీరు దొరకడం కష్టంగా మారింది. పాలకులు మాత్రం కరువు రైతులు, ప్రజల పట్ల కనికరం చూపడం లేదు. కరువు మండలాలు ప్రకటించడం లేదు. కరువు ప్రాంతాలు ప్రభుత్వం ప్రకటించకుండా ఏ ఒక్క సహాయక చర్యలు జరగవు. కావున నంద్యాల జిల్లాను కరువు జిల్లా ప్రకటించాలని డిమాండ్ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం , సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ అన్నారు. ముందుగా నంద్యాల జిల్లాలోని రైతు నగరం, పాండురంగపురం గడివేముల, ఓర్వకల్ మండలం లోని గ్రామాలలోని పంటలు వేసి నష్టపోయిన రైతులను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిపిఎం జిల్లా నాయకులు లక్ష్మణ్, బాలవెంకటట్, సిఐటియు నంద్యాల పట్టణ కార్యదర్శి పి.వెంకటలింగం ప్రజా సంఘాల నాయకులు సురేష్ , శ్రీనివాస రెడ్డి,కృష్ణ, వీరితోపాటు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొనడం జరిగింది.

స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం , సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మన జిల్లాలో రైతులు సాగుచేసిన పంటలు గడిచిన రెండు సంవత్సరాల నుండి అతివృష్టి మరియు అనావృష్టి వల్ల పంట దిగుబడులు తగ్గుతున్నాయి. పాలకుల విధానాల వల్ల విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల సేద్యపు మరియు పంటకోత ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయి. జిల్లా సాధారణ వర్షపాతం 724.9 ఎం ఎం

జిల్లా సాధారణ ఖరీఫ్ విస్తీర్ణం 2,20,230 హెక్టార్లు. సాగు అయినది. 1,80,360 హెక్టార్లు. ఇందులో ఎల్ నినో ప్రభావంతో ప్రభావంతో సాగు చేసిన పంటలో 70% అనగా 1,26,530 హెక్టర్లు పంటలు పూర్తిగా నష్టం జరిగాయి. ఇందులో మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, మిరప, వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయి. అందువల్ల జిల్లాలో రైతులకు సుమారు 316 కోట్ల నష్టం జరిగినది. అందువల్ల కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లాకు కరువు ప్యాకేజీగా 500 కోట్లు కేటాయించాలని డిమాండ్చేశారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులకు సరిపడా పంట రాదు.వచ్చిన పంటలు అమ్ముదామంటే గిట్టుబాటు ధరలు లేవు. ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అందని ద్రాక్ష పండులాగా మారినవి. వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వాలకు లేదు. అందువల్లతక్కువ ధరకు మధ్య దళారులకు అమ్ముకుంటూ, తీవ్రంగా నష్టపోతూ అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. గోరుచుట్టుపై రోకలి పోటుఅన్న చందంగా నేడు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితి వల్ల రైతుల అప్పులు రెట్టింపు అవుతాయి. కొంతమేరకైనా రైతులకు ఉపశమనం కలగాలంటే ప్రభుత్వాల తోడ్పాటు, సహకారం అవసరం. అందుకోసం కరువు జిల్లాను, మండలాలను ప్రకటించాలి.నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.

అదేవిధంగా పాలకుల విధానాలతో పాటు పకృతి రైతుల పాలిట శాపంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో "ప్రభావం పెరిగింది. సాధారణ వర్షపాతం కంటే 53% తక్కువగా వర్షం మన జిల్లాలో కురిసింది. ఖరీఫ్ సీజన్‌లో సాగు అవ్వాల్సిన విస్తీర్ణం కంటే 62 శాతం తక్కువగా ఉంది. పెట్టారు. కౌలు రైతులు ముందస్తు కౌలు చెల్లించి అదనంగా మరో 20,000 పైగా పెట్టుబడి పెట్టారు. సాగు చేసిన తర్వాత వర్షాలు లేక పంటలు ఎండిపోయాయి. ఎండిన పంటను రైతులు దున్నివేశారు. పొలాల నుండి తొలగించారు. పంట దిగుబడి రాక రైతులు, కౌలురైతులు మొత్తం పెట్టుబడి తో పాటు కౌలు చెల్లించిన డబ్బులు కూడానష్టపోయారు. నష్ట పరిహారం అందుతుందని ఆశతో రైతులే పంటల బీమా ప్రీమియం కూడా చెల్లించారు. ఇప్పటికే జిల్లాలో భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. బోరు బావులలో నీటిమట్టం సగానికి పైగా తగ్గిపోయి వేసిన పంటలు చేతికి వస్తుందో, రాదోనన్న ఆందోళనలో రైతులు వేసిన పంటలు ఎండిపోవడం, అత్యధికంగా భూమి ఖాళీగా, బీడుగా ఉండటం వల్ల వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదు. ఉపాధి పనులు లేవు. వలసలు వెళుతున్నారు. చెరువులు, కుంటలు ఎండిపోయి పశువులకు మేత, త్రాగునీరు దొరకడం కష్టంగా మారింది.పాలకులు మాత్రం కరువు రైతులు, ప్రజల పట్ల కనికరం చూపడం లేదు. కరువు మండలాలు ప్రకటించడం లేదు. కరువు ప్రాంతాలు ప్రభుత్వం ప్రకటించకుండా ఏ ఒక్క సహాయక చర్యలు జరగవు. కావున నంద్యాల జిల్లాను కరువు జిల్లా ప్రకటించాలని డిమాండ్ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరుతున్నాం.మన జిల్లాలో రైతులు సాగుచేసిన పంటలు గడిచిన రెండు సంవత్సరాల నుండి అతివృష్టి మరియు అనావృష్టి వల్ల పంట దిగుబడులు తగ్గుతున్నాయి. పాలకుల విధానాల వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్లసేద్యపు మరియు పంటకోత ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయి. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులకు సరిపడా పంట రాదు. వచ్చిన పంటలు అమ్ముదామంటే గిట్టుబాటు ధరలు లేవు. ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అందని ద్రాక్ష పండులాగా మారినవి. వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వాలకు లేదు. అందువల్లతక్కువ ధరకు మధ్య దళారులకు అమ్ముకుంటూ, తీవ్రంగా నష్టపోతూ అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. గోరుచుట్టుపై రోకలి పోటుఅన్న చందంగా నేడు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితి వల్ల రైతుల అప్పులు రెట్టింపు అవుతాయి. కొంతమేరకైనా రైతులకుఉపశమనం కలగాలంటే ప్రభుత్వాల తోడ్పాటు, సహకారం అవసరం. అందుకోసం కరువు జిల్లాను, మండలాలను ప్రకటించాలి.



అందువల్ల నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కరువు జిల్లా సాధించడం,జిల్లాలో కరువు సహాయక చర్యలను అమలు చేసేందుకై 2026 సెప్టెంబర్ 21వ తేదీ అనగా సోమవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చెయ్యడం జరుగుతుంది .కావున మన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

డిమాండ్లు: 1. నంద్యాల జిల్లాను వెంటనే కరువుగా జిల్లా ప్రకటించాలి.

2.కరువు సహాయక చర్యలు తక్షణం చేపట్టాలి.

3.రైతులు, కౌలు రైతుల, పేదలమొత్తం రుణాలను రద్దు చేయాలి.

4.ప్రతి రైతుకు ఉచిత పంటల బీమా అమలు చేసి పరిహారం చెల్లించాలి. 5 కౌలు రైతులు చెల్లించిన ముందస్తు కౌలు డబ్బులు ప్రభుత్వమే తిరిగి ఇప్పించాలి. దేవాలయ భూములకు ముందస్తు. కౌలు చెల్లించిన వారికి ఒక సంవత్సరం అదనంగా కౌలు గడువు పెంచాలి. ప్రభుత్వ పథకాలు కౌలురైతులకు వర్తింప చేయాలి. 6.గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశు వులకు ఉచితంగా మేత సరఫరా చేయాలి.

7.ప్రజలకు, పశువులకు త్రాగు నీటి కొరత లేకుండా చేయాలి. 8 .అన్నిగ్రామాల్లో కూలీలకు ప్రజలందరికీ ఉపాధి పనులు కల్పించాలి. 600 రూపాయలు కూలి ఇవ్వాలి. జీరాం జీ పథకంలో మ్యాండేస్ పద్ధతిని తొలగించాలి. కంటిన్యూషన్ గా పని కల్పించాలి. కరువు వల్ల భూమి గట్టిగా ఉన్నందువల్ల, కూలీలు చేయగలిగిన చోట పని కల్పించాలి. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి. 9.పేదలందరికీ కరువు కూపన్లు పంపిణీ చేసి ఉచితంగా బియ్యం, నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# గణనాథుల నిమజ్జనానికి సర్వం సిద్ధం

- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నగరపాలక యంత్రాంగం
- మూడు ప్రాంతాల్లో నిమజ్జనానికి 15 క్రేన్లు
- అధికార యంత్రాంగానికి భక్తులు సహకరించాలి





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో ఈ నెల 22న అత్యంత వైభవంగా జరగనున్న వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. ఆదివారం ఆయన కె.సి. కెనాల్ వినాయక ఘాట్, నన్నూరు టోల్‌గేట్ సమీపంలో, ఉల్లిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ ఘాట్‌లలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు ప్రాంతాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు కె.సి. కెనాల్ వినాయక ఘాట్ వద్ద 7, నన్నూరు టోల్‌గేట్ సమీపంలో 6, ఉల్లిందకొండ వద్ద 2 చొప్పున మొత్తం 15 క్రేన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, లైటింగ్, బారికేడింగ్, మైక్ అనౌన్స్‌మెంట్స్, డబ్ల్యూబీఎం రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు, నగరపాలక సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.కె.సి. కెనాల్ వినాయక ఘాట్ వద్ద నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని, ప్రస్తుతం అక్కడ 9 అడుగుల ఎత్తులో నీరు నిల్వ ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. నన్నూరు టోల్‌గేట్ సమీపంలో, ఉల్లిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ ఘాట్‌లో కూడా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.నిమజ్జన సమయంలో భక్తులు అధికార యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ కోరారు. విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తీసుకువచ్చే సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా అధికారుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లు, సూచనలను పాటించాలని, క్రేన్ల వద్దకు అనవసరంగా వెళ్లకుండా సిబ్బందికి సహకరించాలని కోరారు.కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులను అందుబాటులో ఉంచి నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. గణనాథుల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈ నరేష్, సానిటరీ ఇంస్పెక్టర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.


# బేతంచెర్ల లో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.



బేతంచెర్ల సెప్టెంబర్ 20 ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో బేతంచెర్ల పట్టణములో గుండె సంబంధ ఉచిత వైద్య శిబిరంను ఆదివారం ఏర్పాటు చేయడమైనది బిపి,షుగర్,ఈ సిజి,2 డి.ఎ.కో. పరీక్షలు దాదాపుగా 150 మందికి ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ గుండె వ్యాధి నిపుణులతో ఉచితంగా చూడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కోఆప్టెడ్ మెంబర్ నాగ సురేంద్ర గౌడ్, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సభ్యులు టి.సువర్ణ,స్వాతి,ఎస్. సువర్ణ,రమ్యశ్రీ, అంజలి, నీలావతి,వరప్రసాద్, హైమావతి మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే శిల్పా





మహానంది, పల్లె వెలుగు గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మహానందిలోని కుమ్మరి సత్రంలో వైసీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి కార్యకర్త కలిసి కట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నాయకులు ఒత్తిళ్లకు లొంగకుండా పోటీ చేయాలన్నారు.వైయస్సార్సీపి పార్టీ గెలుపుకు సైనికుల్లా పని చేయాలన్నారు. మహానంది దేవస్థానంలో లడ్డు నాణ్యత గతంలో బాగుండేదని, ప్రస్తుతం నాణ్యత పూర్తిగా తగ్గిపోయిందన్నారు. అధికారులు దృష్టి సారించి నాణ్యతమైన లడ్డును భక్తులకు అందించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ చేయడం ద్వారా ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి, జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,వైయస్ఆర్ సీపీ నాయకులు వీరారెడ్డి, గజ్జ పెద్ద పకీరయ్య,బోజ్జయ్య, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో మాజీ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ కుటుంబ సభ్యులు పూజలు చేశారు. ఆదివారం వీరికి ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహానంది మండలంలో 42.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో 42.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం మండలంలోని గాజులపల్లె, తిమ్మాపురం, గోపవరం, మహానంది, బుక్కాపురం తదితర గ్రామాల్లో తెల్లవారుజాము నుంచి కురిసిన ఈ వర్షానికి రహదారులు, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లాయి. వాతావరణం మారిపోయి ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా వర్షం కురిసింది. సుమారు రెండు గంటలపాటుగా కుండపోతగా వాన పడింది. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. కుండపోతగా కురిసిన ఈ వర్షం పంటలకు చాలా మేలు చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## యానాంలో మత్స్యకారుల వలకు పులసలు

యానాం, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): గోదావరి పరీవాహక ప్రాంతమైన యానాంలో మత్స్యకారుల వలకు అరుదైన పులస చేపలు చిక్కాయి. స్థానిక చేపల మార్కెట్లో నిర్వహించిన వేలంలో కేవలం రెండు పులసలు ఏకంగా రూ.42 వేల ధర పలకడం విశేషం. వేటలో భాగంగా మత్స్యకారులకు లభించిన ఈ పులస చేపలను కొనుగోలు చేసేందుకు స్థానికులు, వ్యాపారులు తీవ్ర ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో మార్కెట్లో నిర్వహించిన బహిరంగ వేలంలో పెమ్మాడి వెంకటేష్ ఒక పులస చేపను రూ.20 వేలకు దక్కించుకోగా, మరో పులస చేపను నాటి పార్వతి రూ.22 వేలకు కొనుగోలు చేశారు. ఈ రెండు చేపలు కలిపి ఏకంగా రూ.42 వేలకు అమ్ముడుపోవడంతో యానాం చేపల మార్కెట్ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు పులస చేపకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. రుచిలో వీటికి సాటి మరొకటి లేకపోవడంతో ఎంత ధర వెచ్చించైనా కొనుగోలు చేసేందుకు మత్స్య ప్రియులు వెనుకాడరు. గోదావరి ప్రజలకు పులస చేపకు ఉన్న ప్రత్యేకమైన ఆదరణకు ఈ వేలం ధర మరోసారి నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం పులస వేటకు అనుకూలమైన కాలం కావడంతో రానున్న రోజుల్లో తమ వలలకు మరిన్ని పులస చేపలు చిక్కుతాయని, తద్వారా మంచి ఆదాయం లభిస్తుందని స్థానిక మత్స్యకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు



## వినాయకునికి ఘనంగా ప్రత్యేక పూజలు



యానాం, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): స్థానిక ధోబీ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఏలూరి శివప్రసాద్ దంపతులు పాల్గొని విఘ్నేశ్వరుడికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో అర్చనలు, హారతి తదితర కార్యక్రమాలు ఆచరించారు. అనంతరం స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఏలూరి శివప్రసాద్ దంపతులు ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారులపై పశువుల సంచారం.. వాహనదారుల ఇక్కట్లు

కాట్రేనికోన, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): మండల కేంద్రమైన కాట్రేనికోన ప్రధాన రహదారులపై పశువులు ఎక్కడపడితే అక్కడ సంచరిస్తుండటంతో వాహనదారులు, స్థానిక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే గేటు సెంటర్ ప్రాంతంలో పశువులు రోడ్లపైనే తిష్ట వేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో పశువులు గుంపులు గుంపులుగా రహదారులపై పడుకుంటుండటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. చీకటిలో రోడ్లపై పశువులు కనిపించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పశువులను వదిలివేయవద్దని పంచాయతీ అధికారులు వాటి యజమానులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. పంచాయతీ అధికారుల ఆదేశాలను పశువుల యజమానులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి రహదారులపై పశువుల సంచారాన్ని అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## రాజంపాలెంలో కన్నుల పండువగా బాలవినాయకుడి నిమజ్జనం



రాజంపాలెం, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిష్ఠించిన బాలవినాయక స్వామి నిమజ్జనోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా ముగిసింది. గ్రామంలోని యువత, భక్తుల కోలాహలం నడుమ ఈ వేడుకను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రతిమను విరాళంగా అందజేసిన దాతలు గెడా సోమరాజు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. వారికి దుశ్శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సోమరాజు దంపతులతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిమజ్జన ఊరేగింపులో గోపాలపురం ఫుల్ బ్యాండ్, డీజే బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్యాండ్ మేళాల వాయిద్యాలు, యువత నృత్యాల నడుమ స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరవాడంతా ఉత్సాహభరిత వాతావరణంలో ఊరేగించారు. అనంతరం స్వామివారిని పట్టిసీమ గోదావరి నదికి తీసుకెళ్లి శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. భక్తుల చురుకైన భాగస్వామ్యంతో నిమజ్జన కార్యక్రమం అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిసింది

# చిన్న వర్షానికే రైతు బజార్ జలమయం!

- రోడ్డు లెవెల్‌కు నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.
- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్.







ఆదోని (పల్లె వెలుగు): చిన్నపాటి వర్షానికే ఆదోని రైతు బజార్ మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోతోందని, రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి, సమాజ సేవకులు నూర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆదోని పట్టణంలో కురిసిన వర్షంతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించేందుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న రైతు బజార్‌ను పరిశీలించగా భారీగా వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు గుర్తించారు.

రైతు బజార్‌లో మోకాళ్ల లోతు వరకు నీరు నిలవడంతో రైతులు కూరగాయలు విక్రయించేందుకు, వ్యాపారులు వ్యాపారం నిర్వహించేందుకు, వినియోగదారులు కూరగాయలు కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నూర్ అహ్మద్ పేర్కొన్నారు. వర్షపు నీటితో పాటు మురుగునీరు నిలిచిపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని, ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో కూరగాయల విక్రయాలు జరగడం అనారోగ్యకర పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతులు, వ్యాపారులు, వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కెటింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. రైతు బజార్‌ను రోడ్డు లెవెల్‌కు అనుగుణంగా నిర్మించడంతో పాటు వర్షపు నీరు, మురుగునీరు నిల్వ కాకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతం కాకుండా అధికారులు సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబుది దూరదృష్టి : వైసీపీ నేతలది వక్రబుద్ధి




రావులపాలెం, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం, అభివృద్ధిపై దూరదృష్టితో ఆలోచిస్తుంటే, ప్రతి సమస్యను రాజకీయం చేసే వక్రబుద్ధి వైసీపీ నేతలది అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తలెత్తుతున్న సమస్యలను చంద్రబాబుకు ఆపాదించడం సరికాదన్నారు. గతంలో చంద్రబాబు ముందుచూపుతో చేపట్టిన పట్టిసీమ, పురుషోత్తపట్నం, వెలిగొండ ప్రాజెక్టులే నేడు రైతులకు అండగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు మాని ప్రజా సమస్యల పరిష్కారానికి సలహాలు ఇవ్వాలని వైసీపీ నేతలకు ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. ఉచ్చిలి, వసంతవాడ, పేరవరం ఎత్తిపోతల పథకాలతో పాటు కాలువల మరమ్మతులు చేపట్టామని వెల్లడించారు. భూ రికార్డులను సవరించి క్యూఆర్ కోడ్, రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బియ్యం, ఉల్లి లాంటి నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, మద్యం ఎంఆర్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రవాణా, జీఎస్టీ ఖర్చులతోనే పారదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కోటపేట నియోజకవర్గంలో బొడ్డం ఎత్తిపోతల, రావులపాలెం-వాడపల్లి రహదారితో పాటు వాడపల్లి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నియోజకవర్గంలో గంజాయి, అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, సీనియర్ టీడీపీ నాయకులు గుత్తుల పట్టాభి, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, మేడపాటి కాసు రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులు కుసుమె సురేష్, రావులపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొవ్వూరు అచ్చిరెడ్డి పాల్గొన్నారు

# నేడు యథావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



అమలాపురం, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురంలోని జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు అన్ని కేంద్రాల్లో పీజీఆర్ఎస్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ (గ్రా+=గా జఊఅఓవఅ ఖీవవ఑ఎఛ్ఎఎ ఇ= జశీఎవ) ఏర్పాటు చేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ వెల్లడించారు. అర్జీ పరిష్కారం అనంతరం ప్రజలు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలకు సంబంధించి తమ అభిప్రాయాలను నమోదు చేయాలని కోరారు. ప్రజల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో లోపాలను గుర్తించి, ఆ వ్యవస్థను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు వీలవుతుందని ఆమె వివరించారు. పీజీఆర్ఎస్ కేంద్రాలకు నేరుగా రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్ లేదా మీకోసం వెబ్‌సైట్ (ఎవవనిశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ) ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రజలు సాంకేతికంగా అందుబాటులో ఉన్న ఈ సేవలను వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి విజ్ఞప్తి చేశారు

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు.. మంత్రి టీజీ భరత్



కర్నూల్ సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): ద నీటి కష్టాలు ఉన్నప్పటికీ వినాయక నిమజ్జనానికి ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని మంత్రి టీజీ భరత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. కేసీ కెనాల్‌లో రెండు వైపులా గోడలు నిర్మించి, ట్యాంక్ తరహాలో నీటిని నిల్వ చేసి వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. దీంతో పాటు నన్నూరు టోల్ ప్లాజా వద్ద హంద్రీనీవాలో కూడా వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలు తమకు ఇష్టమైన ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి టీజీ భరత్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## చింతపల్లి సతీష్ కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక) ధర్మవరం గ్రామానికి చెందిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ చింతపల్లి సతీష్ కుమార్ ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయన నివాసానికి వెళ్లి స్వయంగా పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం చింతపల్లి సతీష్ కుమార్‌కు గుండెపోటు రావడంతో వైద్యుల సూచన మేరకు ఆసుపత్రిలో స్టెంట్ వేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన ధర్మవరంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నేరుగా సతీష్ కుమార్ నివాసానికి చేరుకుని ఆయనను ఆప్యాయంగా పలకరించారు.



ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సతీష్ కుమార్ సంపూర్ణ ఆరోగ్యంతో అతి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్టీ శ్రేణులు అన్ని వేళలా అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టూ-మెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు. వీరంతా సతీష్ కుమార్‌ను పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. వీరితో పాటు ధర్మవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కన్నులపండువగా ఏడో రోజు గణనాథుడి ఉత్సవాలు

కొవ్వూరు, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక)



నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకలు ఏడో రోజుకు చేరుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. వాడవాడలా భారీ గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించిన ఉత్సవ కమిటీలు భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాంప్రదాయబద్ధంగా స్వామివారికి నిత్య పూజలు జరుగుతున్నాయి.

ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రక్కిలంకలో సరస్వతీ పూజలు, తాళ్లపూడిలో లక్ష్మీ గణపతి పూజలను భక్తిభావంతో జరిపించారు. అలాగే తాళ్లపూడి గ్రంథాలయ వీధిలో దుర్గమ్మ కథల పఠనం, చాగల్లులో ఉత్సాహభరితమైన భక్తి కార్యక్రమాలతో వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. స్వామివారికి కుడుములు, ఉండ్రాళ్లు, వడపప్పు, భారీ లడ్డూలు, పులిహోర వంటి వివిధ రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తున్నారు. పలు చోట్ల భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు. మరోవైపు మూడు, ఐదు, ఏడు రోజుల పూజల అనంతరం పలుచోట్ల గణనాథుని నిమజ్జన కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి విగ్రహాలను భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లి భక్తిశ్రద్ధలతో జలప్రవేశం చేయిస్తున్నారు. అయితే నిమజ్జన ఉత్సవాలు, భారీ ఊరేగింపుల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తుల భద్రత పట్ల పూర్తి బాధ్యత వహించి వేడుకలను ప్రశాంతంగా ముగించాలని పలువురు సూచిస్తున్నారు

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి, ఐదో రోజుకు చేరిన నిరసన దీక్ష

కాత్రేనికోన, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు):




దినపత్రిక) మండల పరిధిలోని గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని వెంటనే పరిష్కరించాలని కాత్రేనికోన మండల వీఆర్ఏలు విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన సమస్యల సాధన కోసం కాత్రేనికోన తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిరసన శిబిరంలో వీఆర్ఏలు మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో వీఆర్ఏల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వేతనాన్ని 6,000 రూపాయల నుంచి 10,000 రూపాయల వరకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైతం ముఖ్యమంత్రి తమ సమస్యల తీవ్రతను అర్థం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మండలంలో సేవలందిస్తున్న నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వీఆర్ఏలందరికీ వెంటనే పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని, శాంతియుతంగా చేపట్టిన ఈ నిరసన దీక్షలను నిరవధికంగా కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాత్రేనికోన మండల వీఆర్ఏలు, నామినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

---

## ఘనంగా రాయల్ ఎన్ ఫీల్డ్ రైడర్ల ఆత్మీయ సమ్మేళనం


### సేవయే లక్ష్యంగా సేవా ట్రస్ట్ ఏర్పాటు



జగ్గంపేట, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): , దినపత్రిక) గొల్లలగుంటలో ఆదివారం రాయల్ ఎన్ ఫీల్డ్ ద్విచక్ర వాహన ప్రియుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. కాకినాడ జయలక్ష్మి రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైడర్ల సేవా ట్రస్ట్ సభ్యులు కాకినాడ నుండి జగ్గంపేట వరకు భారీ ర్యాలీగా విచ్చేశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న రైడర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పూర్తి క్రమశిక్షణతో హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు నరసింహరాజు మాట్లాడుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు, ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ రైడర్ల ట్రస్ట్ ను స్థాపించినట్లు ఆయన స్పష్టం చేశారు. రాయల్ ఎన్ ఫీల్డ్ అంటే కేవలం ఒక ద్విచక్ర వాహనం మాత్రమే కాదని, అదొక బంధమని, ఒక ప్రత్యేక శైలి అని ఆయన అభివర్ణించారు. గతంలో రాయల్ ఎన్ ఫీల్డ్ రైడర్ గా తనకు మంచి గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాన్ని ఇష్టంతో నడిపే ప్రతి ఒక్కరూ తమ సేవా ట్రస్ట్ లో సభ్యులుగా చేరవచ్చని నరసింహరాజు ఆహ్వానించారు. జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు, ఆపదలో ఉన్నవారికి తమ వంతు సాయం అందించేందుకు రైడర్లంతా ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు

## తంటికొండ ఆలయానికి మహర్దశ

గోకవరం, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): , దినపత్రిక) గోకవరం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి మహర్దశ పట్టింది. జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ విశేష కృషితో ఆలయ పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మ్యాచింగ్ గ్రాంట్ పథకం కింద రూ.6 కోట్ల నిధులను అధికారికంగా మంజూరు చేసింది. పేట ఎస్టేట్ ప్రొప్రైటర్, తంటికొండ దేవస్థాన వ్యవస్థాపకులు కీర్తిశేషులు దాసరి సీతారామయ్య మనవడు, గోకవరం మండల మాజీ ఎంపీపీ డీవీవీ సూర్యనారాయణ (డబుల్ మీసాలు) తనయుడు దాసరి సీతారామకృష్ణ ఆలయ అభివృద్ధి కోసం రూ.30 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం తిరుమలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో దాత అందించిన ఈ విరాళాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. దాసరి సీతారామకృష్ణ అందించిన ఈ మ్యాచింగ్ గ్రాంట్ విరాళానికి అనుగుణంగా టీటీడీ వెంటనే రూ.6 కోట్లను మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి మార్గం సుగమం చేసింది. దశాబ్దాలుగా భక్తులు ఎదురుచూస్తున్న పునర్నిర్మాణ కల నెరవేరడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. భారీ



విరాళం అందించిన దాత దాసరి సీతారామకృష్ణను, నిధుల మంజూరుకు విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, దాత సీతారామకృష్ణ తనయుడు దాసరి వెంకట సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు

## అందరినీ ఆదుకునే మనసున్న యువ నాయకుడు విక్రమాదిత్య

తాళ్లపూడి, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక) ప్రక్కిలంకలోని భక్తాంజనేయ దేవస్థానం



అభివృద్ధికి, రాబోయే పుష్కరాల ఏర్పాట్లకు ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్యను ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వలస విశ్వనాథం, సెక్రెటరీ సొలస గిరిధర్ గాంధీ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఈ ఆలయానికి శంకుస్థాపన చేసి, 2022 మార్చి 24న ప్రారంభించినట్లు తెలిపారు. గత రెండు పుష్కరాల సమయంలో 12 రోజుల పాటు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాలు కల్పించి తాళ్లపూడి మండలంలోనే ఆలయం విశేష గుర్తింపు తెచ్చుకుందని వివరించారు. అలాగే దేవస్థానంలో మంగళవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. 2027లో రానున్న పుష్కరాల దృష్ట్యా ఆలయ మరింత అభివృద్ధికి, యాత్రికులకు మెరుగైన వసతులు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేసి సహకరించాలని విక్రమాదిత్యకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ముల్లపూడి రామచంద్రం, పలువురు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్‌కు జ్యోతుల నవీన్ ఘన స్వాగతం

మధురపూడి, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక) కాకినాడలో నిర్వహించనున్న భారతీయం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు



రాజమహేంద్రవరం సమీపంలోని మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆదివారం ఉదయం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా విమానాశ్రయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై నారా లోకేష్, జ్యోతుల నవీన్ విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి సమన్వయ కమిటీ పనితీరుతో పాటు బూత్ స్థాయి బలోపేతంపై మంత్రి ఆరా తీశారు. జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో దూకుడుగా ముందుకెళ్లాలని, ఎన్నికల్లో విజయం సాధించేలా పక్కా వ్యూహంతో పనిచేయాలని నారా లోకేష్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతీయం కార్యక్రమానికి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. విమానాశ్రయం నుంచి ఉదయం 9.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలకు చేరుకుంటారు. అనంతరం ఉదయం 9.50 నుంచి 10.20 గంటల వరకు భారతీయం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి దేశభక్తి, నైతిక విలువల ప్రాముఖ్యతపై ప్రసంగిస్తారు

## అన్నదేవరపేటలో తీవ్ర విషాదం

### -ప్రమాదవశాత్తు కాలువలో పడి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

తాళ్లపూడి, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): , దినపత్రిక) అన్నదేవరపేట గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ దేశాభత్తుల ప్రసాద్ (38) ప్రమాదవశాత్తు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో పడి మృతి చెందాడు. ఈ అకస్మాత్తు ఘటనతో అన్నదేవరపేట గ్రామంలో తీవ్ర



విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. శనివారం ఉదయం ప్రసాద్ తన స్వగ్రామం నుంచి గోపాలపురం మండలం పెద్దాపురం వెళ్లేందుకు బయలుదేరాడు. మార్గమధ్యలో చిట్యాల సమీపంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో అతడు ప్రమాదవశాత్తు పడిపోయి నీట మునిగాడు. సమాచారం అందుకున్న వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి ప్రసాద్ మృతదేహాన్ని వెలికితీశారు. చిన్న వయసులోనే ప్రసాద్ మృత్యువాత పడటంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అత్యంత విషాదకరమైన ఈ దురదృష్టకర సంఘటన పట్ల తెలుగుదేశం పార్టీ యువగళం ప్రతినిధులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## స్వర్ణ భారతి పాఠశాలలో ఘనంగా 'గ్రీన్ కలర్ డే' సంబరాలు

కొవ్వూరు, సెప్టెంబర్ 20 (పల్లె వెలుగు): దినపత్రిక) ధర్మవరంలోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ప్రీ-ప్రైమరీ సెక్షన్ విద్యార్థులకు 'గ్రీన్ కలర్ డే' సంబరాలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల



కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ వేడుకల్లో భాగంగా ప్రీ-ప్రైమరీ విభాగానికి చెందిన చిన్నారులందరూ ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చని బెలూన్లతో అందంగా అలంకరించడంతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పలు రకాల ఆకుకూరలు, వివిధ కాయగూరలతో ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. నిత్య జీవితంలో ఆకుకూరలు, కూరగాయలు తినడం వల్ల కలిగే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను, పచ్చని ప్రకృతి పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు పిల్లలకు సులభశైలిలో వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి వినూత్న వేడుకలు చిన్నారులలో రంగుల పట్ల స్పష్టమైన అవగాహనను, వారిలోని సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రకృతితో మమేకమయ్యేలా విద్యార్థులకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్



అయినవిల్లి, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ అయినవిల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం లభించింది. అనంతరం న్యాయమూర్తి స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ ముఖమండపంలో ప్రధాన అర్చకులు జస్టిస్ ఎన్. హరినాథ్‌కు వేద మంత్రోచ్ఛారణల మధ్య వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ విళ్ళ సూర్యనారాయణ న్యాయమూర్తిని శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి, ఇతర ఆలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఘన స్వాగతం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 20 ( (పల్లె వెలుగు): దినపత్రిక) రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు



రాజమహేంద్రవరం సమీపంలోని మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కాకినాడలో జరగనున్న ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు విమాన మార్గంలో చేరుకున్న మంత్రిని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కాకినాడలో 'భారతీయం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విశేష కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి నారా లోకేష్ ఆదివారం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వద్ద మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటించారు. నియోజకవర్గ పరిస్థితులు, స్థానిక రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది. విమానాశ్రయంలో స్వాగత కార్యక్రమం ముగిసిన అనంతరం, కాకినాడలో చాగంటి కోటేశ్వరరావు నేతృత్వంలో జరగనున్న 'భారతీయం' కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సందడి చేశారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com